# శ్రీ కనకదుర్గ
# అష్టోత్తర పద్య శతకము

ఉప్పలూరి లక్ష్మీనారాయణ



# శ్రీ అనుగ్రహ కనకదుర్గ అష్టోత్తర పద్య శతకము



స్ఫూర్తి-ప్రచురణకర్త
**శ్రీ కామోదుల సూరిబాబు**
ప్రధాన ధర్మకర్త,
అనుగ్రహ దుర్గాదేవాలయం
సీతన్నపేట, విజయవాడ-3.


రచన
**ఉప్పలూరి లక్ష్మీనారాయణ**
డివిజనల్ ఇంజనీర్ (విశ్రాంత)
బి.ఎస్.ఎన్.ఎల్., విజయవాడ.

ప్రథమ ముద్రణ - **2011**

ప్రతులు - **1000 కాపీలు**

మూల్యం - **అమూల్యం**

ప్రతులు కొరకు - **శ్రీ కామోదుల సూరిబాబు**
ప్రధాన ధర్మకర్త,
అనుగ్రహ దుర్గా దేవాలయము,
సీతన్నపేట, విజయవాడ-520 003.
సెల్ : 93912 43816

ప్రింటింగ్ - శ్రీ అనుగ్రహ కనకదుర్గ ఆశీస్సులతో....
**శ్రీ రామా బైండింగ్ వర్క్స్**
ఎమ్. రంగనాథ్
చల్లంరాజువారి వీధి,
విజయవాడ-1. సెల్ : 9246894939

# తొలిపలుకు

శ్రీ కామోదుల సూరిబాబు ధన్యజీవి. భవానీ భక్తుడు, ఆధ్యాత్మక చింతన కలవాడు, అనితర పరోపకార పరాయణుడు, శ్రమజీవి. నిత్య కర్తవ్యతా పరాయణుడు.

శ్రీ సూరిబాబు పూర్వీకులు దుర్గాభక్తులు. దాదాపు తొమ్మిది దశాబ్దులుగా అనుగ్రహ దుర్గాదేవి విగ్రహము సీతన్న పేటలో ఏలూరు కాలవ ప్రక్కన చిన్న ఆలయములో ప్రతిష్టించి, పూజలు చేయుచూ, నిత్యము ఆరాధించుచూ, తరించు చున్నారు. చిన్నతనము నుండి శ్రీ సూరిబాబు తలిదండ్రులు, తాతల, పూజలు చూచుచూ తన్మయించుచూ దుర్గామాత భక్తిలో పరవశించెడువాడు. బాల్యము నుండియు దుర్గ ఆరాధనలు, వుత్సవములు, పూజలు, ధూప దీప నైవేద్యములతో శ్రీసూరిబాబు దుర్గాదేవి ప్రగాఢ భక్తుడుగా మారి, ఆ మాత దేవాలయ వున్నతికి, నిర్మాణ, అభివృద్ధికి కంకణము కట్టుకొనినాడు.

యీ లోపల 2004లో మునిసిపల్ కార్పొరేషన్ వారు రోడ్లు విస్తరణ కార్యక్రములో దుర్గామాత విగ్రహము తొలగించి, రోడ్డు మీద వుంచి, దేవాలయము కూలగొట్టినారు.

యీ చర్యకు కామోదుల వంశమువారు ఖిన్నులై ఆరోజు యెంతగానో కుమిలి, కుమిలి దుఃఖించినారు. శ్రీ సూరిబాబు పడిన పరితాపమునకు అంతులేదు. బాధకు తుది లేదు. నిద్రాహారములు మానివేసి, అహర్నిశలు శ్రమించి, మొక్కవోని పట్టుదలతో, దుర్గామాత ఆశీస్సులతో, స్థానికుల సహకారముతో, రాజకీయ నాయకుల అండ దండలతో, అధికారుల సలహాలతో, కుటుంబ సభ్యుల నిర్విరామ, నిరంతరకృషితో దుర్గాదేవికి రోడ్డు ప్రక్కన, కాలువ వొడ్డున శ్రీ సూరిబాబు ఆలయ నిర్మణమునకై

పూనుకొని, దుర్గాదేవిని పునఃప్రతిష్ఠించి నిత్య ధూపదీప నైవేద్యములు కొనసాగించినాడు.

ఆహా ! అకుంఠిత దీక్షకు సాటి అయినదిలేదు గదా.

యీ మహాయజ్ఞములో శ్రీ సూరిబాబు ఎన్నో శ్రమలు పడినాడు, ఎందరినో ఆశ్రయించినాడు. బహు యిబ్బందులకు లోనై ఎన్నో యిక్కట్లు అనుభవించియు, చిన్నతనమున ఉన్న దుర్గాదేవి భక్తతన అకుంఠిత దీక్షతో, కఠోరశ్రమతో ప్రగాఢపు పట్టుదలతో శ్రీసూరిబాబు యీయజ్ఞమును కొనసాగించినాడు. యింకను కొనసాగించుచున్నాడు. అనుగ్రహపు దుర్గాదేవి, కరుణా కటాక్షములు అపారములు. భక్తుల పాలిట కొండంత బంగారము. దీనుల పాలిట ఆరాధ్యదేవత. భక్తులను కాపాడే బంగారు తల్లి. యింక ధ్వజస్థంభ ప్రతిష్ట, ప్రాకార నిర్మాణము, కళ్యాణ మంటపము నిర్మాణములు పూర్తి కావలసియున్నవి. దాతలు అనేక రకములుగా ప్రోత్సాహము చేయుచున్నారు. యింకను అనేక మంది దాతల సహకారము అవసరమైయున్నది, అనుగ్రహ దుర్గాదేవి ఆలయ నిర్మాణ మహాయజ్ఞములో దాతలు విరివిగా పాల్గొని, వారి వారి సహకారములు శక్తి వంచన లేకుండా అందజేసి, శ్రీ సూరిబాబుకు సహకరించి, వారి వారి ధార్మికచింతన చాటుకొని శ్రీఅనుగ్రహ దుర్గాదేవి ఆశీస్సులకు పాత్రులై అమ్మవారి నిత్య పూజలు, విశేష పూజలు, నవరాత్రి మహోత్సవములు, చండీహోమములు, శుక్రవారపు పూజలు మరెన్నో భక్తితత్పరత కార్యక్రమములో పాలుపంచుకొని తమ తమ అభీష్టములు యీడేర్చుకొనవలసినదిగా సవినయముగా మనవి చేస్తున్నాము. భక్తులు అనుగ్రహ దుర్గాదేవి నిత్యదీవెనలు అందుకొందురు గాక. ఈ మహాయజ్ఞములో దాతలు తమ తమ సహాయ సహకారములు విరివిగా అందజేయుదరని ఆశిస్తూ....

భక్తబృందము

**అనుగ్రహ దుర్గాదేవి ఆలయము,**

సీతన్నపేట, విజయవాడ-3

# శ్రీ కామోదుల సూరిబాబు పరిచయ పద్యములు

ఉ॥ ధన్యుడు సూరిబాబు ధర, దుర్గకు భక్తత బాల్య ప్రాయమున్
మాన్యుడు కష్టజీవి సరి మానస మందున దుర్గచింతనన్
పుణ్యము పొందు కామొదుల వంశపు పెద్దలు దుర్గ దీవనన్
ఎన్నివ్రతంబు నోము ఫలయోగ్యత దుర్గను భక్తిగొల్చుటల్

ఉ॥ ధర్మము నిత్య నిష్ఠసరి ధార్మిక చింతన దుర్గ పూజ స
త్కర్మలు చేయబూని మరి దేవళ ఆలయ నిర్మితంబుకై
శ్రద్ధగ సూరిబాబు ధన సంపద భారము లెక్క చేయకన్
దుర్గను కొల్వుదీర్చె సరి దీటుగ సీతనపేట యందునన్

చం॥ తలపగ లెక్కలేని మరి తీవ్రపు కష్టము నిల్చి గెల్చియిన్
అలుపది లేక దుర్గగుడి కట్టడ కాంక్షిత మానసుండునై
సలిపెను జైత్రయాత్ర సరి సాధక బాధలు యెన్నివచ్చినన్
నిలిచెను సూరిబాబు తన కామిత చింతన దుర్గ భక్తతన్

చం॥ మనమున సూరిబాబు తగ పొందగనుగ్రహ దుర్గదీవెనల్
అనయము భార్య పుష్ప సరి భర్తకు వెంటగ అండ యండగన్
తనయులు శంకరాజయులు భావనదీక్షగ శైవ భాగ్యతన్
గుణముల, తండ్రి పోల్కి మరి సద్గుణ మెల్గిరి పితృభక్తతన్

చం॥ సరసుడు సాధుశీల సరి మానస వర్తన సత్ప్రవర్తతన్
మురిపెము మీర మెల్గి పదిమందికి మంచిని పంచిపెట్టుచున్
కరుణతొ భక్తి మానసము కానగ యంతట, భక్తిచింతనల్
వరముగ సూరిబాబు మది వాసిగ నిల్చెను దైవధ్యానమున్

చం॥ తపనయు మంచి పట్టుదల తగ్గని తర్గని దీక్షమానసన్
సఫలత నొందజేసె సరి సాధ్యము నొందగ దుర్గయాలయా
సుఫలత గాంచె సూరి మది నిర్మల నిశ్చల కార్యదక్షతన్
తపముగ దీక్షబూన మరి తథ్యము సాధ్యము యెట్టి కార్యమున్

చం॥ కలుగును దుర్గదీవెనలు కాంక్షిత మానస సూరిబాబుకున్
వలపుగ సూరిబాబు మరి వాసిని గాంచును దుర్గదీవనన్
మెలుగును సూరిబాబు ధర మంచిగ సంఘము బాగుకోరుచున్
వెలుగును వంశకామొదుల వృద్ధిని గాంచియు భావికాలమున్

ఉ॥ కార్యము సిద్ధిబొంద కడు కష్టము లొందిన సూరిబాబు స
త్కార్యపు దుర్గమాతల ననుగ్రహ దేవళ కట్టడంబుకై
భారము దాల్చి యెంతయును భీతిలి కుండక కార్యదక్షతన్
సార్ధతనొందె దుర్గ నసమాన్య దివ్య కటాక్ష వీక్షణన్

ఉ॥ యెందరొ దానశీలురుల సాయము భావన మాట సంపదన్
కొందరి కార్యసాధనపు కోమలచిత్తపు సౌమ్య చింతతో
బాధను మర్చిపోయి మరి సాధన ధీమతి సూరిబాబు తా
సిద్ధిని బొందు చుండెమరి శాశ్వత సత్కృప దుర్గదీవనన్

చం॥ సదమల చిత్త భావన వదాన్యుల కిద్దియె మాదువిన్నపాల్
యెద మరిదాన చింతనను మోదము నందగ దానధర్మతన్
బుధజన దానశీలురులు దానము చేసియు దుర్గదీవనల్
పదిలము పొందగావలయు నాలయనిర్మిత దుర్గదేవికిన్

ఉ॥ భక్తిని దివ్యసాధనము భావన చింతన దుర్గపూజనల్
ముక్తికి రాజబాట యది మానసమందున దుర్గభక్తతల్
శక్తిని గూడగట్టుకొని సాధన జేసిన దుర్గభావనల్
వ్యక్తిగ నట్టివాడు తగ పాత్రుడు బొందగ దుర్గ దీవనల్

ఇట్లు

**ఉప్పలూరి లక్ష్మీనారాయణ**

డివిజనల్ ఇంజనీర్ (విశ్రాంత)

బి.ఎస్.ఎన్.ఎల్, విజయవాడ

విజయవాడ

ది. 10-2-2011

ఉ॥ శ్రీకర వాసి గాంచు భువి శక్తిని గొల్చిన భక్తి రక్తిగన్

1) ముక్తిని గూర్చు మాతనిటు మానసముంచిన నిశ్చలాగ్రతన్

నిక్కము జీవితంబుమరి ధన్యతగాంచును దుర్గ దీవనన్

వాక్కున నిల్చి జీవులకు విశ్వపు శాంతిని గూర్చు దుర్గమా

ఉ॥ నిర్మల మాతవై జనుల నిత్యము గాచెడు గొల్చువారికిన్

2) ధర్మము గూర్చుచుండు ధర ధీరత దుర్గను తల్చువారికిన్

కర్మలు జేయునట్టి జన కారుణి గాచును యెల్లవేళలన్

దుర్గపు జీవితంబు దరి దాటగ జేయుము దుర్గమాతమా

చం॥ సకల కళానురాగ ధరసన్నుత సద్గుణరాశివై సదా

3) ముకుళిత హస్తులై యెదను మోదము నందెడు జీవకోటికిన్

వికలము లేక కాచెదవు వీరత ధీరత శక్తి హస్తమున్

సుకరము మమ్ముగాచి భువి శాంతత నింపుము దుర్గమాతమా

చ॥ సతతము నవ్వుమోము భవతాపము బాపగ భక్తికోటికిన్

4) వెతలను పారద్రోలు నుత వార్నిధి దాటగ జీవకోటికిన్

గతజలసేతు బంధనల గొప్పగ మార్చును దుర్గదీక్షతన్

మతినుత నిన్ను గొల్వ తను భక్తత పెంచుము దుర్గమాతమా

ఉ॥ చల్లని దివ్యకాల శుభ జీవన సంద్రపు సంధ్యవేళలన్

5) మెల్లని హాయిగొల్పు నవ మాధురి మందపు దివ్యహాసముల్

వుల్లము పొంగిపోవు మధు వీక్షణ భాగ్యపు ముగ్ధతేజముల్

తల్లిరొ భాగ్యమాత జన తాపము దీర్చుము దుర్గ మాతమా

ఉ॥ దుర్గపు జీవితంబు సరిదాటుట దుర్లభ కష్టమేరికన్

6) వుగ్రము దుర్ఘటంబగును వాసిగ దుర్గను లోదలంపకన్

అగ్రము వుగ్రమైన సరి యెంతటి దుర్ఘట కార్యమైన యా

దుర్గను లోదలంప భువి ధీరతధాస్తులు భక్తకోటికిన్

చ॥ అభయము దుర్గ మాత తగ దల్చిన మానస దివ్యవీణలన్

7) శుభమగు యెల్లవారికిను సాత్విక ధార్మిక తత్వమార్గతన్

విభవము సర్వవీనులకు వీనుల విందుగ దుర్గ ఘోషణల్

శుభ భవ దివ్యదీవెనలు శోభలు గూర్చుము దుర్గమాతమా

చ॥ వినయము గూర్చు జీవులకు వాసిగ మాతను సంస్మరించినన్

8) తనువులు పొంగిపోవు మరి తన్మయచిత్తత దుర్గ మ్రొక్కినన్

అనునయ మొందవచ్చు తగ దుర్గను శక్తిని భక్తి భావనన్

అణుకువ తోటి నిన్ను భువి భక్తిని గొల్వగ శక్తినింపుమా

చ॥ మనము సుఖంబు బొందనగు భవ్యత దుర్గను చూచినంతటన్
9) కనులు యపూర్వపూర్వ శుభ కాముక శోభను సంతరించెడున్
జనులు దలంచు కార్యములు జాగృత దీర్చును శక్తి మోదమున్
కనికరమింత జూపి భువి కర్కశ భావము రూపు మాపుమా

ఉ॥ అమ్మవు నీవు మాకు ధర మమ్ముల గాచెడు కల్పవృక్షమై
10) కమ్మగ భక్ష్యభోజ్యములు కోర్కెలు దీర్చెడు దుర్గధేనువై
ధర్మము సత్యమున్ ధరను ధార్మిక కర్మలు నిత్యనిష్ఠలై
కర్మలు సల్పునట్లు  భువి కాంక్షిత కోర్కెలు గూర్చు మాతమా

ఉ॥ సీతన పేటయందు తగ శీతల మాతగ దుర్గనంశగన్
11) సాత్విక మూర్తివై వెలసి శాశ్వత సంతస గూర్చి తీవు
భక్తత పెంచి భూతలము భ్రాతత భావము వృద్ధి చేయుచున్
ధాత్రిని సర్వజీవుల కనుగ్రహముంచియు గావు దుర్గమా

ఉ॥ వుగ్రము తీవ్రరూపమున వుధృతి  దాల్చెను యెల్లలోకముల్
12) భోగము భాగ్య సంపదలు భావము నందున యెల్ల జీవికిన్
త్యాగపు బుద్ధిలేక మరి తీవ్రపువాదము హెచ్చుమీర మా
వుగ్రతమాన్పి వేయ ధరనుగ్రహముంచుమ దుర్గమాతమా

చ॥ వరము దలంచ భాగ్యమటు వాసిగ దుర్గను పూజజేయుటల్
13) భరము భజింప మానసము భీకర కర్కశ భావముండుటల్
కరము జనాళి చింతనము కారుణి భక్తత గల్గి యుండుటల్
తరమె భవాబ్ధి దాటుటనుగ్రహ దుర్గపుచింత లేకయున్

చ॥ శుభకరదాయ మౌను మది శాంభవి చింతన మానవాళికిన్
14) అభము శుభంబు మానవుల భావపు చింతలు తీర్చి వేయుచున్
విభవము కల్గజేయుచును బాధలు బాపుచు భక్తకోటికిన్
శుభమును గూర్చి కావుమిల శోభనదాయిని దుర్గమాతమా

చ॥ గురుతర దివ్యశక్తి గురు కామిత దక్షత దీక్ష తత్వమున్
15) సరస మనోభిలాష బుధ సాత్విక చింతన భక్తి మార్గమున్
గిరిసుత మంజులాభి శుభ గౌరిని దుర్గను మానసంబునన్
మురిపెము తోటి గొల్వ సరి మానవజాతికి మోక్షమార్గమౌ

ఉ॥ యెంతని పొంగిపోదు మరిమానస మందున దుర్గదర్శనన్
16) యింతని యింతియేయననియు యేమని చెప్పగు దుర్గ భావనల్
వింతగు దుర్గమాత నవరాత్రుల నద్భుత వేషధారణల్
సంతస మందునిల్పి భువి శాంతియు గూర్చుము దుర్గమాతమా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sri+Anugraha+Kanakadurga+Ashtottara+Padya+Satakamu**

* * *